www.vastavam.in

# వాస్తవం.ఇన్

డిజిటల్ పత్రిక
ఎడిటర్: దండుగుల శ్రీనివాస్

News you can trust

| సోమవారం | 21-07-2025 |

## మాటిచ్చాడు...నిలబెట్టుకున్నాడు!

### రాహుల్ సిప్లిగంజ్‌కు కోటి రూపాయల నజరానా



**వాస్తవం, హైదరాబాద్ :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌కు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. బోనాలు పండగ సందర్భంగా ప్రభుత్వం తరఫున కోటి రూపాయల నగదు పురస్కారాన్ని ప్రకటించారు. పాతబస్తీలో పుట్టి సొంత కృషితో ఎదిగిన రాహుల్, 'ఆర్‌ఆర్‌ఆర్' సినిమాలో 'నాటు నాటు' పాటతో అంతర్జాతీయ స్థాయిలో ఆస్కార్ అవార్డు సాధించాడు. తెలంగాణ యువతకు మార్గదర్శకుడిగా సీఎం ప్రశంసించారు. గత ఎన్నికలకు ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్, రాహుల్‌కు 10 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కోటి రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ మాట నిలబెట్టారు.

## బోనమెత్తిన భాగ్యనగరం!



# బోనాలు పరిపూర్ణం... సీఎం హర్షం



**చారిత్రాత్మక గోల్కొండలో వెలసిన జగదాంబిక ఎల్లమ్మ తల్లికి ఆషాఢ మాసం తొలి బోనం సమర్పించడంతో జంటనగరాల్లో మొదలైన బోనాల ఉత్సవాలు దేవాదాయ శాఖ, ఇతర శాఖల కృషి, పర్యవేక్షణతో నెల రోజుల పాటు జరిగిన బోనాల ఉత్సవాలు విజయవంతం కావడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.**

**వాస్తవం, హైదరాబాద్:**

తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక సంస్కృతికి ప్రతీక బోనాల పండుగ అన్నారు. ప్రకృతితో మమేకమై జీవించే వ్యవసాయ ఆధారిత సమాజ సాంప్రదాయ సామూహిక తాత్వికత, బోనాల పండుగ సందర్భంగా తెలంగాణ గడ్డమీద నుంచి ప్రపంచానికి ప్రదర్శితం అవుతుందన్నారు. తెలంగాణ సాంప్రదాయానికి అద్దంపట్టే బోనాల జాతరతో రాష్ట్రమంతటా ఆధ్యాత్మకత ఉట్టిపడిందన్నారు. గోల్కొండలో మొదటి బోనంతో ప్రారంభమైన ఆషాఢ బోనాల జాతర లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారికి బోనం సమర్పించడంతో బోనాల ఘటం ముగుస్తుందన్నారు. బోనాల ఉత్సవాలు విజయంతం కావడానికి కృషి చేసిన అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు.

# ఫాంహౌస్ వీడిన దేవుడు!

## ఇక నందినగర్‌లో కొలువు!!

### ఇక ఫామ్‌హౌజ్ కేసీఆర్ కాదు...!

**నందినగర్‌లోనే అధినేత తిష్ట!!**

**ఆరోగ్యరీత్యా ఫ్యామిలీతోనే ఉండాలని నిర్ణయం..**

**ఇక ఇప్పట్లో ఫామ్‌హౌజ్‌కు వెళ్లే చాన్స్ లేదు..!**

**ప్రతిపక్షాలకు ఫామ్‌హౌజ్ పేరుతో దునుమాడే చాన్సూ లేదు**



**వాస్తవం EXCLUSIVE STORY**

**దండుగుల శ్రీనివాస్**



ఓడినప్పట్నుంచీ కేసీఆర్ ఫామ్‌హౌజ్‌కే పరిమితమయ్యాడు. ప్రతిపక్షాలకు అస్త్రంగా మారాడు. సీఎం రేవంతైతే మాట్లడితే చాలు ఫామ్‌హౌజ్ వదలవా..? రా బయటకు. అసెంబ్లీకి రా చర్చ పెడదాం. ఓడిస్తే జనాలకు దూరంగా ఉండాల్నా..? నువ్వేం లీడర్వు ఫామ్‌హౌజ్‌లోనే పంటావు..! ఇదే ముచ్చట. పాపం కేసీఆర్‌కు ఫామ్‌హౌజ్‌లో పన్నా ప్రశాంతత లేకుండా పోయింది. ఇప్పుడు కేసీఆర్ ఫామ్‌హౌజ్‌లోకి వెళ్లొద్దని నిర్ణయం తీసుకున్నాడు. అంటే రేవంత్ దెబ్బకు ఫామ్‌హౌజ్‌కు పోవడానికే జంకుతున్నాడా? కాదు. ఆయన ఆరోగ్యం బాగాలేదు. విషమించింది. మొన్న ఆరోగ్యం బాగాలేకనే ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యాడు. పరీక్షల కోసం నందినగర్‌లోనే ఉన్నాడు. మళ్లా ఫామ్‌హౌజ్ వైపు పోలేదు. ఇక పోడు కూడా. ఎందుకంటే... ఆయనకు ఇప్పుడు ఫ్యామిలీ సేవలు అవసరం. మొన్నటి వరకు ఒక్కడే ఒంటరిగా ఫామ్‌హౌజ్‌లో గడిపాడు. మధ్యలో



కాలు జారి కిందపడి తుంటి ఎముక విరిగడం, సర్జరీ కావడం తేరుకోవడానికి చాలా సమయమే పట్టింది. ఆ తరువాత క్రమంగా ఆయన ఆరోగ్యం క్షీణిస్తూ వస్తోంది. ఆస్పత్రిలో షేరీఖ్ కావడం చాలా రోజుల తరువాత మొన్నే జరిగింది. అందుకే ఆయన ఆస్పత్రికి అందుబాటులో ఉండటంతో పాటు ఫ్యామిలీ మెంబర్స్ సమక్షంలో ఉండటమే బెటరని వైద్యులు సూచించారు. దీంతో ఆయన నివాసం నందినగర్‌లోనే బస చేస్తున్నాడు. కొందరికి మాత్రమే అపాయింట్మెంట్ ఇస్తున్నాడు. అసవరమైనప్పుడే సమీక్షలు పెడుతున్నాడు. కేటీఆర్, హరీశ్‌రావు తదితర ముఖ్య నేతలతోనే ఆయన ములాఖత్ అవతున్నాడు. లిమిట్‌గా మాట్లాడుతున్నాడు. ఎక్కువ స్పందించడం లేదు. ఆరోగ్యంరీత్యా ఆయన ఇక ఫామ్‌హౌజ్‌కు వెళ్లకపోవడమే బెటరని అంతా అనుకుంటున్న నేపథ్యంలో నందినగర్‌లో ఆయన బస చేస్తున్నాడు.

## నౌకలో భారీ అగ్నిప్రమాదం..




**నిర్దేశం, ఇండోనేషియా:**

ఇండోనేషియాలోని తలీసే ద్వీపానికి సమీపంలో కేఎం బార్సిలోనా వీఏ పాసిం జర్ షిప్‌లో ఘటన. 280 ప్రయాణికులతో బయలుదేరిన ఆ షిప్‌లో ఒక్కసారిగా మం టలు, కమ్ముకున్న దట్టమైన పొగలు.. దీం తో తమ ప్రాణాలు కాపాడుకోవడం కోసం షిప్‌లో నుంచి సముద్రంలోని దూకేసిన ప్ర యాణికులు.. బిరంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టిన రెస్క్యూ బృందాలు.

## ప్రపంచ వ్యాప్తంగా భూకంపాలు

**ఇరాన్, తజికిస్తాన్, అస్సాంలో ప్రకంపనలు**

**ఉత్తర ఇరాన్‌లో 5.6 తీవ్రతతో భూకంపం**



ఇరాన్‌లో మరోసారి భూకంపం సంభవించింది. ఆదివారం తెల్లవారుజామున ఉత్తర ఇరాన్‌లో 5.6 తీవ్రతతో భూమి కంపించింది. భూకంప కేంద్రం భూమి అంతర్భాగంలో 4 కిలోమీటర్ల లోతులో ఉందని యూరోపియన్ మెడిటేరనియన్ సీస్మోలాజికల్ సెంటర్ (జుమీఋ) తెలిపింది. ఇప్పటివరకు నష్టాలు లేదా ప్రాణ నష్టాలకు సంబంధించిన వివరాలు అందలేదు, అధికారులు పరిశీలిస్తున్నారు. - వాస్తవం, ఇరాన్

# సీఎంను కలిసిన కడియం టీమ్!

### ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై చర్చలు

**వాస్తవం, హైదరాబాద్ :**


హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సారథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, మామిడాల యశస్విని రెడ్డి, కేఆర్ నాగరాజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, జిల్లా అభివృద్ధిపై చర్చించారు.

**క్రీడలు, విద్యా సంస్థల ప్రోత్సాహంపై అభినందనలు**

తెలంగాణలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్స్ మరియు క్రీడా పాఠశాలల స్థాపన ద్వారా నాణ్యమైన విద్య, క్రీడల ప్రోత్సాహానికి విశేష కృషి చేస్తున్న ముఖ్యమంత్రిని ఎమ్మెల్యేలు అభినందించారు. వరంగల్ జిల్లాలో అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడాకారులు ఎంతో మంది ఉన్నారని, వారిలో చాలామందికి అర్జున, ద్రోణాచార్య అవార్డులు లభించాయని వెల్లడించారు.

**క్రీడా సౌకర్యాల అవసరం మరియు విజ్ఞప్తి**

ప్రస్తుతం వరంగల్‌లో జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం ఒక్కటే ఉందని, ఇది జిల్లా క్రీడా అథారిటీ ఆధ్వర్యంలో వివిధ క్రీడలకు సేవలందిస్తోందని తెలిపారు. నగరం విస్తరిస్తుండటంతో ప్రస్తుత స్టేడియం అవసరాలు తీర్చలేకపోతోందని వివరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ క్రీడా పాఠశాల స్థాపన అవసరమని, ఇది విద్య, క్రీడా శిక్షణ, రాష్ట్ర-జాతీయ-అంతర్జాతీయ కార్యక్రమాలకు సన్నద్ధత పెంచుతుందని కోరారు. ధర్మసాగర్ మండలం ఉన్నికిచెర్ల గ్రామంలో సర్వే నెం. 325లో 20 ఎకరాల ప్రభుత్వ భూమి జాతీయ రహదారి 163కి అనుకుని అందుబాటులో ఉందని తెలిపారు.



**ముఖ్యమంత్రి సానుకూల స్పందన**

వరంగల్‌లో క్రీడా పాఠశాల మరియు క్రికెట్ స్టేడియం మంజూరును త్వరగా చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, సంబంధిత శాఖ సెక్రటరీకి ఆదేశాలు ఇచ్చారు. వరంగల్ అభివృద్ధికి పూర్తి సహకారం ఉంటుందని, త్వరలో చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. దీనికి ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు.